# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 17 జులై 2024 , పేజీలు 06


## భక్తిశ్రద్ధల మధ్య పీర్ల పండుగ



- పెద్ద పులుల ఆట,జానపదుల పాటతో హెూరెత్తిస్తున్న పల్లె జనం - చిన్న పెద్ద పీరీల వెంటే

తిర్యాణి మండలంలో పెద్ద సరిగత్తినీ పురస్కరించుకొని మండలంలోని భక్తులు పీరీలకు మలిద, మటీకీల మొక్కలు చెల్లించుకున్నారు. ఆశన్న ఉషన్న వారన్నదమ్ములు ఆశన్న ఉషన్నా లాల్ అంటూ అలహా చుట్టూ ఎగురుతూ చిన్న, పెద్ద ఆనందంగా గడిపారు.

వివరాలు 2 లో

సీజనల్ వ్యాధుల నియంత్రణపై

## అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత**



మంచిర్యాల,జులై16, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో సీజనల్ వ్యాధులు, కీటకజనిత వ్యాధులు, డెంగ్యూ, మలేరియా,చికెన్గున్యా,అంటు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రత్యేక వైద్య నిపుణులు,ఎండి. ఫిజీషియన్లు, 23 ఆసుపత్రుల వైద్యులతో సమీక్ష నిర్వహించి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆసుపత్రలకు వచ్చే జ్వర బాధితుల వివరాలు రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేసి ప్రతి రోజు వివరాలను జిల్లా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. డెంగ్యూపై తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై ప్రజలకు వివరించాలని,ప్రభుత్వ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, టి-డయాగ్నొస్టిక్ హబ్లలో ఎలిసా పరీక్ష నిర్వహించిన తరువాతనే డెంగ్యూగా నిర్ధారణ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు-2010 ప్రకారం ఆసుపత్రిలో ఉండవలసిన పరికరాలు,సౌకర్యాలు కల్పించడంతో పాటు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.వైద్యుల వివరాలు,రుసుము వివరాలు,ఆసుపత్రిలో అందించే వైద్య సేవల వివరాలు అందరికీ తెలిసే విధంగా ప్రదర్శించాలని,స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం పుట్టబోయేది ఆడ బిడ్డ,మగ బిడ్డ వివరాలు తెలుపడం జరుగదని ప్రజలకు అర్థమయ్యే విధంగా గోడప్రతులు,ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించాలని,లింగ నిర్ధారణ చేయించుకున్నా,చేసినా, ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరమని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు వైద్య సేవల కొరకు వైద్యులను సంప్రదించిన సమయంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని, వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేసి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందించినట్లయితే తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అప్రమత్తంగా ఉండవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, డి.డి. ఎం.ప్రవళిక, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ప్రమాదం అంచున సింగరేణి 33 కేవీ విద్యుత్ లైన్

**- పట్టించుకోని సింగరేణి విద్యుత్ శాఖ అధికారులు**
**- ఇబ్బంది పడుతున్న కాల్ టెక్స్ ప్రజలు**



ఇండ్ల పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్

బెల్లంపల్లి, జూలై 16, సూర్య మేజర్ న్యూస్:

సింగరేణి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ప్రాంతంలో నాడు ఏర్పాటు చేసిన సింగరేణి 33 కేవీ విద్యుత్ లైన్ మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సింగరేణి యాజమాన్యం తమ అవసరాల కోసం ముప్పది ఏళ్ల క్రితం బెల్లంపల్లి కాల్ టెక్స్ లో ఉన్న 132/33 కేవీ సబ్ స్టేషన్ నుంచి బెల్లంపల్లి ఏరియా లోని మాదారం, గొలేటి, కైరీగూడ, ప్రాంతాల్లో సింగరేణి గనులకు, కాలనీలకు విద్యుత్ సరఫరా చేసేందుకు 33 కేవీ విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేశారు. కాల క్రమేణా కాల్ టెక్స్ ప్రాంతం దిన దిన అభివృద్ధి చెందుతు ఉండడంతో విద్యుత్ లైన్ ఉన్న ప్రాంతంలో ఒక కిలోమీటర్ పొడవున ఉన్న ప్రాంతంలో లక్షలాది రూపాయలు పెట్టి స్థలాలు కొన్న వారు 33 కేవీ విద్యుత్ లైన్ మూలంగా ఇండ్లు కట్టలేక పోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాడు బెల్లంపల్లి నుంచి గోలేటి, ఖైరిగూడ ,మాదారం లకు విద్యుత్ సరఫరా చేయగా రెండు దశాబ్దాల క్రితం బెల్లంపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. నేడు మందమర్రి 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి కాల్ టెక్స్ మీదుగా ఉన్న పాత లైన్ ద్వారానే పై ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

**విద్యుత్ లైన్ కారణంగా జరిగిన ప్రమాదాలు ఇలా....**

ఇక్కడ కొద్ది నెలల క్రితం ఇల్లు నిర్మిస్తుండగా ఓ వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. ఓ బాలిక అంగ వైకల్యురాలైందని, తరుచూ ఇక్కడివారు అనేక ప్రమాదాలకు గురౌతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విద్యుత్ లైన్ మూలంగా కొద్ది నెలల క్రితం ముగ్గురు వ్యక్తులు విద్యుత్ ఘాతానికి గురై అంగ వైకల్యులైన ఘటనలున్నాయి.

**విద్యుత్ శాఖ పట్టించుకోవాలంటున్న పబ్లిక్...**

దినదినాన అభివృద్ధి చెందుతున్న కాల్ టెక్స్ ఏరియాలో లక్షలాది రూపాయలు పెట్టి ఈ ప్రాంతంలో భూమి కొన్నట్లు ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఇల్లు కట్టుకునేందుకు భూమికొనగా 33 కేవి విద్యుత్ లైన్ అడ్డుగా ఉందని దీంతో తాము ఆ ప్రాంతంలో ఇల్లు కట్టుకోలేక తమకు ఉన్న భూములు వృధాగా పడి మూలుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్,సింగరేణి సంస్థ సీఎండి,మందమర్రి,బెల్లంపల్లి ఏరియాల జనరల్ మేనేజర్లు వెంటనే స్పందించి కాల్ టెక్స్ మీదుగా ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్ దారి మళ్లించి మరోచోట ఏర్పాటు చేయించాలని కాల్ టెక్స్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## తపాలా శాఖలో మందు పార్టీ

**- పని వేళలలోనే మందు పార్టీ**
**- సోషల్ మిడియాలో వైరల్ అవుతున్న విడియో**
**- సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

వాంకిడి, జూలై 16,సూర్య మేజర్ న్యూస్,

మండల కేంద్రంలోని తపాల కార్యాలయంలో మందు పార్టీ చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కార్యాలయ పని వేళలోనే ఒక అధికారితో పాటు మరో ఇద్దరు సిబ్బంది కలిసి బీరు బాటిళ్లు తెచ్చుకుని దావత్ చేసుకున్నట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో కార్యాలయ సిబ్బంది తీరుపై స్థానికుల నుంచి అనేక విమర్శలు వస్తున్నాయి. గతంలో మండల పోస్టల్ సిబందిపై అనేక ఆరోపణలు ఉండగా ప్రస్తుతం బయటికి వచ్చిన మందు పార్టీ నిర్వాకం పలు విమర్శలకు దారి తీస్తుంది. బాధ్యత రహితంగా ప్రవర్తించి కార్యాలయ పని వేళలోనే ఇలాంటి కార్యాకలాపాలకు పాల్పడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# భక్తిశ్రద్ధల మధ్య పీర్ల పండుగ

## అసలు మొహర్రం పండుగ అంటే ఏమిటి ?

## ఎందుకు జరుపుకుంటారు?

మొహర్రం పండుగ. దీన్నే పీరీల పండగ, పీర్ల పండగ, సవార్ల పండుగ అని కూడా పిలుస్తుంటారు. తెలంగాణలో ఒక్కో చోట ఒక్కోలా పిలుచుకుంటారు. ఈ పండుగ ఇస్లామిక్ క్యాలెండర్ మొదటి నెలను, కొత్త ఇస్లామిక్ సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇస్లామిక్ మొహర్రం పర్వదినానికి చాలా ప్రాముఖ్యత



ఉంది. ముస్లింలు ఈ పవిత్ర మాసాన్ని హిజీ లేదా అల్లా మాసం అని కూడా పిలుస్తారు. ఈనెలలో ముస్లిం ప్రజలు మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తారు. మొహర్రం నెల ఇస్లామిక్ క్యాలెండర్ లోని 12 చంద్రమాసాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా కొత్త చంద్రుడి రూపం ఆధారంగా ఈ నెల ప్రారంభాన్ని నిర్ణయిస్తారు.అయితే ఈసారి మొహర్రం పండుగ జూలై 17వ తేదీ వస్తుంది.ఈ పండుగను 10 రోజుల పాటు వేడుకగా చేసుకుంటారు. ప్రజలు అషురాకు ముందు 9వ రోజు ఉపవాసం పాటిస్తారు. అలాగే పదో రోజున అంటే అషురా రోజున కూడా ప్రజలు ఉపవాసం ఉండాలి. అషురా రోజు అల్లాహ్ పట్ల కృతజ్ఞత చూపడానికి ఒక అవకాశంగా భావిస్తారు. అషురా రోజున పెద్ద సంఖ్యలో ముస్లింలు ఊరేగింపులు నిర్వహిస్తారు. అలాగే సంతాప కర్మను కూడా చేస్తారు. కొందరు మసీదులను సందర్శిస్తారు. ప్రార్థనలూ చేస్తారు. ఎక్కువ సమయం అక్కడే గడుపుతారు.హుస్సేన్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటారు. చాలా మంది వ్యక్తులు ఛాతీలపై కొట్టుకుంటూ, నుదిటిపై కొట్టుకుంటారు. అలాగే శరీరాన్ని హింసించుకుంటారు.చాలా మంది రక్తం చిందిస్తారు. ఇలా చేసుకుంటూ వారు తమ బాధను వ్యక్తం చేస్తారు. కత్తులతో గుచ్చుకుంటూ గాయాలు చేసుకుంటారు. ముస్లిం ప్రజల ప్రకారం మొహర్రం ఆనందకరమైన పండుగ కాదు ఇది శోకం లేదా దుఃఖాన్ని తెలిపే నెలగా భావిస్తారు.

### కుల,మతాలకు అతీతంగా

కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా హిందువులు కూడా ఈ పండుగను చేసుకుంటారు. చాలా భక్తి, శ్రద్ధలతో ఈ పది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. పెద్ద పులుల వేషాలు వేసి అషురా రోజు పీరీల ముందు నడుస్తుంటారు. మరికొన్ని చోట్ల అయితే పది రోజుల పాటు పెద్ద పులుల వేషాలు వేస్తూ ఊరంతా తిరుగుతుంటారు.ముస్లింలతో పాటు హిందువులు కూడా జరుపుకునే ఈ పండుగ అంటే అందరికీ ఇష్టమే.తిర్యాణి మండలంలోని తిర్యాణి,సుంగపూర్,ఉల్లి పిట్ట, రోంపల్లి గ్రామాలలోని ప్రజలు ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు.

## ఇందాని గ్రామంలోడ్రైడే,

**వాంకిడి, జూలై 16,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని ఇందాని గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు.అంటు వ్యాదులు,విష జ్వరాలు ప్రభల కుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. గ్రామంలో డ్రైడే నిర్వహించి టైర్లు కూలర్లు,ట్యూబ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు.అనంతరం వైద్య శిభిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్. ఎమ్ఎల్ హేచ్పి సుచరిత, ఏఎన్ఎం కాంత, గంగుబాయ్, కమల పాల్గొన్నారు.



## నూతన షాప్ ప్రారంభించిన సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్

**జైనూర్ జులై16 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలోని మహాగావ్ గ్రామానికి చెందిన పృథ్వీరాజ్ చౌహాన్ అనే యువకుడు మండల కేంద్రంలో నూతన బట్టల షాప్ ను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ను ఆయన్ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పిఏసియస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే,రాథోడ్ ఉత్తమ్, రెడ్డి నాయక్, దస్తగిరి, యశ్వంత్



రావ్, నర్సింగ్ మోరే,కాంతారావు,రాథోడ్ సికిందర్,కోర్రల మహేందర్, గోవిందరావు, హరిచంద్, ప్రకాష్, ఉపేందర్, సంతోష్, విజయ్,అశోక్,షేక్ అహ్మద్,రాము జీవాలే,రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం



**తలమడుగు,జూలై 16, సూర్య మేజర్ న్యూస్:**

చాంద(టి) గ్రామానికి చెందిన తెలంగి సురేందర్ గత కొన్ని నెలల కిందట మరణించడంతో వాళ్ళ కుటుంబనీ అండగా నిలిచే కుటుంబ పెద్ద చనిపోయి ఆ కుటుంబం బాధలు ఉందని తెలుసుకొని తెలంగి సురేందర్ స్నేహితులు మంగళవారం రోజు వాళ్ళ స్నేహితులంతా కలిపి రూ.50000 వేల రూపాయలు వాళ్ల భార్య కూతురు జాయింట్ అకౌంట్ తీసి అందులో ఈ డబ్బులను ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ డిపాజిట్ డాక్యుమెంట్ను మంగళవారం వారి స్నేహితులు రేంజర్ల ప్రవీణ్ , రమకాంత్, కిరణ్ , శ్రీకాంత్ ,రామన్న లు వారి కుటుంబానికి అందజేసి ఉదారత ను చాటుకున్నారు. మా స్నేహితుడి కుటుంబానికి ఎప్పుడు మేము అండగా ఉంటామని స్నేహితులు తెలిపారు.

### బిఎస్ఎఫ్ ఎంపికైన యువకుడిని

## సన్మానించినా దేవాపూర్ గ్రామస్తులు

**తలమడుగు,జూలై 16, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన నరుకుల పోచ్చన్న మరియు సునీత దంపతుల కుమారుడు నరుకుల శివ కుమార్ కి బిఎస్ఎఫ్ (బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్) ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా మంగళవారం గ్రామస్థులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేసి ఇలాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకోవాలి అని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో దాతజీ కిరణ్,శానం శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, పూలవేణి గణేష్,పోరండ్ల రాములు, పిట్ల శేఖర్, వినోద్, ఆశన్న మరియు గ్రామస్థులు, యువకులు పాల్గొనడం జరిగింది.



### బెల్లంపల్లిలో తైక్వాండో సబ్ జూనియర్స్

## రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలు

**బెల్లంపల్లి, జూలై 16, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఈనెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ లోని ఆర్పి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో 38వ రాష్ట్ర తైక్వాండో బాల, బాలికల ఛాంపియన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వహణ కమిటీ చైర్మన్ రిటైర్డ్ సీ బీ సీఐ డీ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్, తైక్వాండో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జెనరల్ సెక్రీటరీ, తైక్వాండో




రాష్ట్ర టెక్నికల్ కమిటీ చైర్మన్ జిల్లపల్లి వెంకటస్వామి లు తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈనెల 19వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఈ క్రీడా పోటీల ప్రారంభ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, టైక్వాండో అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, అండ్ జనరల్ సెక్రటరీలు ముటా శ్రీనివాస్, కురువ శ్రీహరి లు హాజరై పోటీలు ప్రారంభిస్తారని వారు స్పష్టం చేశారు. సబ్ జూనియర్స్, క్యాడెట్ ,12 నుంచి 60 కేజీల విభాగాల్లో బాల, బాలికల కు ఛాంపియన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు బాలురు 400 మంది, బాలికలు 400 మంది హాజరవుతారని వారు స్పష్టం చేశారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు కన్నాల హైవే రోడ్ లో గల తిరుమల ఫంక్షన్ హాలు,పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, సింగరేణి కళావేదిక రోడ్ లో గల అభ్యాస స్కూల్ లలో భోజన వసతి సౌకర్యాలు పూర్తి స్థాయి లో కల్పించినట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీన జరిగే క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి లు హాజరై పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందినవారిలో 52 క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటారని వారు వివరించారు. ఈ సమావేశంలో పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు అంజద్, పీడీలు బండి రవి, యాదండ్ల బలరాం, పీ ఈ టీ లు ఎస్ కె రాజ్ మహమ్మద్ ఎండి చాంద్ పాషా, క్రీడాకారులు ఎస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట ప్రారంభం

**బెజ్జూర్,జూలై 16, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి రెండు సంవత్సరాల పైబడిన పిల్లల పేర్లను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అంగన్వాడీలను బలోపేతం చేయాలని తాజా మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జావిద్ అలీ ఖాన్,అంగన్వాడీ కార్యకర్త సిహెచ్ శ్రీలత,ఆశా కార్యకర్త నాగమణి,అంగన్వాడి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆసుపత్రిలోని అడిక్షన్ సెంటర్‌ను

## సందర్శించిన మంచిర్యాల డిసిపి



**మంచిర్యాల టౌన్, జులై 16,సూర్య మేజర్ న్యూస్:**

మంచిరాల జోన్ డిసిపి ఏ.భాస్కర్ మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించి,ఆవరణను పరిశీలించి,సూపరింటెండెంట్,ఆర్ఎంఓ,డ్యూటీ వైద్యులతో మాట్లాడి అన్ని శాఖల, ప్రభుత్వం మత్తు పదార్థాల నిర్మూలనకు వ్యతిరేకంగా తీసుకుంటూ చర్యల్లో భాగంగా ముఖ్యంగా పునరావాస కేంద్రం పనితీరును అడిగితెలుసుకొన్నారు.ఆసుపత్రి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.అదే విధంగా ఆసుపత్రిలో నిర్వహింస్తున్న పోలీస్ అవుట్ పోస్ట్ విధులు నిర్వహిస్తున్న అధికారులను 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయండి రైతుల విభజన కాదు



**తలమడుగు,జులై 16,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో మంగళవారం రైతులు ఎమ్మార్వోకి రుణమాఫీ విధివిధానాల గురించి వినతి పత్రం అందించడం జరిగింది. సోమవారం తెలంగాణ ప్రభుత్వం రైతు రుణ మాఫీకి సంబంధించి విడుదల చేసిన రైతురుణమాఫీ మార్గదర్శకాలు ఎన్నికల హామీకి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఆంక్షలరుణమాఫీ వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలోని ఒకరికే రుణమాఫీ వర్తిస్తుంది, అనే నిబంధన సరికాదని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ చేస్తాం అన్న విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, చిన్న రైతులు, పెద్ద రైతులు అంటూ రైతుల మధ్య విభజన సృష్టించవద్దని అన్నారు. రైతన్నలకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాము .లేనియెడల రైతన్నలు కలిసి ఉద్యమ బాట చేపట్టవలసి వస్తుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నల్ల పద్మాకర్ రెడ్డి, జలం మల్లేష్,బగిడి భూమయ్య,అండే నారాయణ వివిధ గ్రామాల రైతన్నలు పాల్గొన్నారు.

### రైతులకు డిజిటల్ తరుగతుల ద్వారా అవగాహణ

**పెంచికల్పేట్,జులై 16,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్పేట్ మండలంలో మంగళవారం ఎల్కపల్లి రైతువేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో" వానాకాలం పంటల్లో ఎరువుల యాజమాన్యం" గురించి రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఏఓ.రాజులనాయుడు, రైతులకు వీడియోలో చూపించిన అంశాలను వివరంగా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీవిద్య, లావణ్య, శివ. ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి పట్టణంలో

## వన మహోత్సవ కార్యక్రమం



**బెల్లంపల్లి, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని 1వ వార్డు లో మొక్కల పంపిణి చేయడం జరిగింది. అదే విధంగా వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండకుండా ఫాగింగ్, బ్లీచింగ్ కూడ వార్డ్ లో చేపించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డు లలో వర్షాకాలం దృశ్య దోమల బెడద లేకుండా ప్రతీరోజూ బ్లీచింగ్, ఫాగ్గింగ్ చేపివ్వడం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. ఈ కార్యక్రమములో వార్డు గౌరవ కౌన్సిలర్ సూరం సంగీత, ఎన్విరాన్మెంటల్ ఇంజీనీరు సంతోష్, టి ఎమ్ సి దుర్గయ్య , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానం

**ఆదిలాబాదు,జులై16,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్బంగా పటేల్ రమేష్ రెడ్డిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బూర్గుల మల్లేష్,ఉపాధ్యక్షులు తడ్పేన వెంకట్ రెడ్డి,మావల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, నలిమెల నవీన్ రెడ్డి,



కుదురుపాక సురేష్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### - బిజెపి మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్

**నేరడిగొండ, జులై 16,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని మండల బిజెపి అధ్యక్షులు సాబ్లె సంతోష్ సింగ్ అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ప్రకటించి దానికి రేషన్ కార్డు జత చేయడం ఏంటని ఆయన అన్నారు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని అన్నారు ప్రభుత్వం నిబంధనలు నిబంధన పెట్టడంతో సగం మంది రైతులకు రుణమాఫీ అందదని అన్నారు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అని అన్నారు ఇకనైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రాఘవులు రాజశేఖర్ ప్రవీణ్ రాములు ఉన్నారు.



### రుయ్యాడి హాసేన్ హుసేన్ దేవస్థానాన్ని దర్శించుకున్న

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,

### డైరీ మాజీ చైర్మన్ లోక భూమరెడ్డి

**తలమడుగు, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణలో మొహరం పండగ అనగానే వినిపించే పేరు రుయ్యాడి గ్రామానికి మాజి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో చరిత్ర గల హస్సేన్ హుస్సేన్ దేవస్థానాన్ని మంగళవారం బోథ్ ఎంఎల్ఏ అనిల్ జాధవ్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షులు లోక భూమరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రుయ్యాడి గ్రామంలో మోహర్రం పండుగను ఘనంగా నిర్వహిస్తారు. అనేకమంది భక్తులు రుయ్యాడి



గ్రామానికి వస్తు దర్శించుకుంటారని దేవస్థానం కమిటీ అధ్యక్షుడు లోక భూమారెడ్డి తెలిపారు. హస్సేన్ హుస్సేన్ దర్శించుకోవడానికి వచ్చిన ముఖ్య అతిథులను గ్రామస్తులు డప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి డా. ఎల్చాల దత్తాత్రేయ,మండల కన్వీనర్ తోట వెంకటేష్, యువ నాయకులు అభిరాం రెడ్డి, బీఆర్ఎస్వి జిల్లా నాయకులు అబ్దుల్లా, ఎల్మా శ్రీనివాస్ రెడ్డి, పోతారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గంగాధర్, సతీష్ రెడ్డి, బొజ్జ ప్రవీణ్, రాజు, నర్సింహులు, పోచ్చన్న, గజానంద్, రమాకాంత్, కౌడాల మహేందర్, రాజు, రాకేష్, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మబాట అంగన్వాడి బాట

**లక్ష్మణచాందా,16జులై,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చామన పెల్లి,మునిపెల్లి,పొట్టపెల్లి తదితర అన్ని గ్రామాలలో "అమ్మబాట - అంగన్వాడి బాట" కార్యక్రమంలో బాగంగా మంగళవారం రోజున అంగన్వాడీ కేంద్రాల నుండి ర్యాలి నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలలోపు చిన్నారులను




అంగన్వాడి కేంద్రాలలో చేర్చటం కోసం సామాజిక చైతన్యం చేశారు.పూర్వ ప్రాథమిక విధ్యను అంగన్వాడి కేంద్రాల ద్వార ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అందించాలనే సంకల్పంతో నూతన తెలంగాణ ప్రభుత్వం అమ్మబాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు.ఇందులో బాగంగా గత సోమవారం నుండి ఈ నెల 20 వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రెండున్నర సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చుకోనున్నారు. చివరి రోజైన శనివారం సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించ నున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. చిన్నారులందరికీ కూడ ప్రత్యేక యూనిఫాంను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,ఆశా కార్యకర్తలు,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య



అంగన్వాడీలలో భద్రత గల

## వాతావరణంతో సౌకర్యాల కల్పన

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, 16 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ భద్రత గల వాతావరణంలో సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్



తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం, ఆర్. ఆర్. కాలనీ, అప్పపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సదుపాయాలు, అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అనుకూలతలను పరిశీలించడం జరిగిందని, అవసరమైన మరమ్మత్తులు, మూత్రశాలల ఏర్పాటు, పెయింటింగ్, ఆట వస్తువులను సమకూర్చడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో భద్రత గల వాతావరణంలో సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో 11 అంగన్వాడీ కేంద్రాలను పూర్తి వినూత్నంగా ఆధునీకరించడం జరుగుతుందని, 250 కేంద్రాలలో మూత్రశాలలు, 60 కేంద్రాలలో నీటి కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు సమయానుకూలంగా పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, జిల్లా స్వయం సహాయక సంఘాల ఎ.పి.డి. రామకృష్ణ, ఆసిఫాబాద్ శిశు అభివృద్ధి అధికారి సాదియా, అసిస్టెంట్ ఇంజనీర్ శశిధర్, అంగన్వాడి టీచర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని

## ఆర్థిక స్వావలంబన సాధించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి, 16 జూలై సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం అప్పపల్లి, ఆర్ ఆర్ కాలనీ నందు మహిళా శక్తి పథకంలో ఎంటర్ప్రైజెస్ విభాగంలో గుర్తించిన యూనిట్ లబ్ధిదారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అగతాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇందులో స్త్రీ నిధి,బ్యాంక్ ద్వారా డైరీ, పెరటి కోళ్ళు, మదర్ ఈట్, సోలార్ కుసుమ్ యూనిట్, న్యూ ఎంటర్ప్రైజెస్, కిరాణం,గిర్ని పలు అంశాలపై చర్చించి యూనిట్ నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.డైరీ/ఫిషరీస్ / సోలార్ కుసుం ( హౌస్ ఓల్డ్ పర్పస్) / మీసేవ సంబంధించి 2, 3 రోజుల్లో లబ్ధిదారులందరికీ అవగాహన సదస్సు,ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల లబ్ధిదారులు రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ఎదుగుదలే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. నూతన గ్రూపులో సభ్యులుగా చేరాలని, ప్రతి ఒక్క మహిళ 18 సంవత్సరాల నుంచి 60సంవత్సరాల లోపల ప్రత్యేకమైన సంఘంలో చేరి సంఘం బలోపేతం చేసి ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం డైరీకి (ఆవు, గేదె) యూనిట్ కు ఎంపికైన లబ్ధిదారులతో మాట్లాడి పశువులను పక్క రాష్ట్రాల నుండి తీసుకురావాలని, ప్రతిరోజు 8నుంచి 10 లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందని, ఉత్పత్తి అయిన పాలు విజయ డైరీకి పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎ.పి.ఎం.శ్రీనివాస్,స్త్రీ నిధి ఆర్. ఎం. శ్రీనివాస్, మేనేజర్ హెూక్కు, సి.సి. లు సురేందర్, హనుమంతు,శంకర్, వి . ఓ.ఎ. కవిత, వి.ఓ. ఓ.బి. పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడి బాట కార్యక్రమం

**కాగజ్ నగర్ టౌన్,16 జూలై సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలం లోని భట్టుపల్లి సెక్టర్ పరిధిలోని గజ్జిగూడ అంగన్వాడి సెంటర్ లో మంగళవారం



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ మాధవి లత మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలను కచ్చితంగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు చదువు ఆరోగ్యం క్రీడలు అక్షరాభ్యాసాలు నేర్చుకునేందుకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కాగజ్నగర్ టౌన్,16 జూలై సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో 20 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 11 మందికి శస్త్ర చికిత్స అవసరం అని వైద్య నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగాసొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత మాట్లాడుతూ ఆపరేషన్ అవసరం ఉన్నవారు అధైర్య పడవద్దు అని వారికి ఉచితంగా లైన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి,గోపి సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ ను

## సన్మానించిన ఐకేసి సిబ్బంది

**వాంకిడి, జూలై 16,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మేనేజర్ విష్ణువర్ధన్ ను నూతనంగా మేనేజర్ బాధ్యతలు స్వీకరించిన జె ,కృష్ణ ను ఐకేపీ సిబ్బంది మంగళవారం శాలువలతో సన్మానించారు. రుణాల మంజూరులో అందించిన సహకారానికి బదిలీపై వెళ్తున్న మేనేజర్ను కొనియాడారు. మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు మంజూరు చేసి సహకరించాలని నూతనంగా వచ్చిన మేనేజర్ను కోరారు. ఈ కార్యాక్రమంలో ఐకేపీ ఏపియం మహేష్, సీసీలు, బ్యాంకు సిబ్బంది, వివోలు పాల్గొన్నారు.



# షరతులు లేకుండా రైతు రుణమాఫీ జరగాలి

**బోథ్, జులై 16,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో బోథ్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డికి సూటి ప్రశ్న. ఎలక్షన్స్ కంటే ముందు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేస్తానని మాటిచ్చారని, అదే విధంగా ఏలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, డిమాండ్ చేశారు. రైతులు రుణమాఫీ కోసం రేషన్ కార్డు జత చేయడం ఎందుకని ప్రశ్నించారు.ఇప్పటికి కొత్త రేషన్ కార్డులు చాలా మంది రైతులకు లేవని, దీంతో చాలా మంది రైతులు నష్టపోతారని అన్నారు.ఎలక్షన్ కంటే ముందు ఒక మాట ఎలక్షన్స్ తర్వాత ఒక మాట చెప్పడం సరికాదని సిఎం రేవంత్ రెడ్డి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు. బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ ఉన్నారు.



### విద్యార్థినులకు మెనూ ప్రకారం

# పౌష్టిక ఆహారం అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్,16 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల ఆవరణ, మూత్రశాలలు, తరగతి గదులు, భోజనశాల,



పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయంలో బాలికలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల శుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, ప్రతిరోజు విద్యాలయ పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, విద్యార్థినుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, భోజనంలో తాజా కూరగాయలతో చేసిన ఆహారాన్ని అందించాలని, నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాప పండరి

**కుబీర్,జూలై 16,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సాప పండరి సందర్శించారు.అనంతరం ఆయన పాఠశాలలో కొనసాగుతున్న భోజన గదిని,పాఠశాల గదులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అంతేకాకుండా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పలు పాఠశాల సమస్యలను ఆయనకు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుబీర్ మండల యువకులు దత్తాతి,శ్రీకర్,కిరణ్,ఎస్.గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



## వారసంతలో పీరీల ఊరేగింపు

**జన్నారం, జూలై 17 ,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో మొహరం వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం జన్నారం



వారసంతలో పీరీలు ఊరేగించారు. డప్పుల చెప్పులతో సంతలో ఊరేగింపు చేయడంతో భక్తులు దర్శించుకున్నారు. కామన్ పెల్లికి చెందిన పీరీలు జన్నారంలో ఊరేగింపు చేయడంతో జన్నారం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

### అనుభవ వైద్యులకు

## సర్టిఫికెట్లు ఇవ్వాలనే నిర్ణయం హర్షనీయం



**బెల్లంపల్లి, జూలై 16, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పి.ఎం.పి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి శిక్షణా తరగతుల కోసం ప్రత్యేకించి సర్టిఫికెట్ల జారీ కోసం ఆర్ఎంపీ, పిఎంపీలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గతంలో శిక్షణ పొందిన అనుభవ వైద్యులకు నేటికీ సర్టిఫికెట్ల ప్రధానం చేయలేదు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో తక్షణ ప్రాథమిక వైద్య సేవలు అందించడానికి అనుభవ వైద్యులు సిద్ధంగా ఉన్నారు. వీరందరికీ శిక్షణ తరగతులు నిర్వహించి, సరైన అవగాహన కల్పించి సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల ప్రకటన చేయడం ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన గాను మండలాలు గ్రామాల వారీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని అనుభవ వైద్యులకు సూచిస్తున్నాం అని ఓ ప్రకటనలో తెలియజేశారు.

### భాష్యం పాఠశాలలో

# ఘనంగా గోరింటాకు సంబరాలు

**నిర్మల్,జూలై 16,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసం ప్రారంభం సందర్భంగా పాఠశాల విద్యార్థులు గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకులతో ఆనందోత్సాహాల మధ్య గోరింటాకు వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు కృత్రిమమైన మెహందీలను కాకుండా ప్రకృతి సిద్ధంగా లభించే గోరింటాకు పత్రాలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.



## మామిడి తోటలో పేకాట రాయుళ్ళ అరెస్టు

**కడెం,జూలై 16, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలం చిట్యాల గ్రామ శివారులో గల మామిడి తోటలో మంగళవారం రోజున సాయంత్రం పేకాట ఆడుతున్నారు అనే సమాచారం మేరకు వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఏడుగురు పేకాట ఆడుతుండగా పట్టుబడినట్లు కడెం ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. పేకాట ఆడుతుండగా వారి వద్ద నుండి 20,210 రూపాయలను సీజ్ చేశామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ సాగర్ రెడ్డి పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**కడెం,జూలై 16, సూర్య మేజర్ న్యూస్ :**

కుటుంబ సభ్యులు మందలించారని క్షణికావేశంలో పురుగుల మందు సేవించి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం రోజున కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గంగారం 27 సంవత్సరాల వయసు గల యువకుడు మద్యానికి బానిసవుతున్నాడని, కుటుంబ సభ్యులు మందలించడంతో ఈనెల 10వ తేదీన రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు . వెంటనే కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి , చికిత్సలు అందిస్తుండగా చికిత్స పొందుతూ సోమవారం రోజున అర్ధరాత్రి మృతి చెందినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై తెలిపారు.

### శ్రీరాంపూర్ ఉపరితల గనిని

## సందర్శించిన సింగరేణి డైరెక్టర్



**శ్రీరాంపూర్, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఉపరితల గనిని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ అధికారి జి వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మంగళవారం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, క్వారీలోని జివిఆర్, సిఆర్ఆర్ ఓబి కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో రోజువారి నిర్దేశిత లక్ష్యం, లక్ష క్యూబిక్ మీటర్లను తప్పనిసరిగా తీయాలని,దానికి సంబంధించి అన్ని ప్రణాళికలు వేసుకోవాలని,వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని, ఉత్పత్తి అయిన బొగ్గును త్వరగా వినియోగదారులకు అందించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశిత ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం శ్రీనివాస్, టీ శ్రీనివాస్,గని మేనేజర్ బ్రహ్మాజీ సంక్షేమాధికారి అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్లో ఎల్లమ్మకు బోనాలు

**నిర్మల్ జూలై 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణం శాంతినగర్ కాలనీలో ఉన్న ఎల్లమ్మకు మంగళవారం కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేకంగా వండిన నైవేద్యంతో మహిళలు, యువతులు ఊరేగింపుగా తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా అమ్మవారికి బోనాలను సమర్పిస్తామని కాలనీ వాసులు తెలిపారు.



## డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో పోషకాహార యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం



**నిర్మల్ ప్రతినిధి జులై 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కిషోర బాలికలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, అంగన్వాడీ టీచర్ జయంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో ముఖ్యంగా రక్తహీనత సమస్య ఉంటుంది. దీని వలన బరువు తక్కువ ఉన్న బిడ్డలు పుట్టడం,తల్లికి అధిక రక్తస్రావం కావడం జరుగుతుంది. కాబట్టి ఇనుము ఎక్కువగా ఉన్న ఆహారం అంటే ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం,రాగులు, తీసుకోవాలని అదేవిధంగా పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉన్న స్త్రీకి సుఖప్రసవం జరుగుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఆశ మంగమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. డ్రీమ్ సొసైటీ కో ఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ డ్రీమ్ సొసైటీ ద్వారా గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటి దగ్గర ఖాళీ స్థలాలు ఉన్న వారికి 14 రకాల పోషకాహార కూరగాయల విత్తనాలను పెట్టిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ కో ఆర్డినేటర్ చిన్నయ్య, ఆశ వర్కర్ మంగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు జయంతి, దేవుబాయి,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొనడం జరిగింది.

## అమ్మ మాట - అంగన్ వాడి బాట

**మందమర్రి, జులై 16, సూర్య మేజర్ న్యూస్.**

పిల్లలకు తొలి ఒడి అమ్మ అయితే మలి ఒడి అంగన్వాడీ కేంద్రాలేనని, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా అమ్మ మాట అంగన్ వాడి బాట పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మందమర్రి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. జులై 15 నుండి 20 వ తారీకు వరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అమ్మమాట అంగన్వాడి బాట ప్రత్యేక కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఆదేశాల మేరకు మంగళవారం అంగన్వాడి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మందమర్రి మండల పరిధి ఆదిల్ పేట్ గ్రామంలోని పలు వాడల్లో తిరుగుతూ బడి ఈడు పిల్లల్ని ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీఓ రాజేశ్వర్ హాజరై వారు మాట్లాడుతూ రెండున్నర యేళ్లు దాటిన పిల్లలను ప్రీస్కూల్ అంగన్వాడి సెంటర్ కి పంపించాలని గ్రామంలోని తల్లి దండ్రులను కోరారు. కొత్తగా చేరబోయే పిల్లలకు జులై 20 న సామూహిక అక్షరభ్యాసం నిర్వహిస్తామని, అంగన్ వాడిలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రి స్కూల్ సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పౌష్టికాహారం ప్రతి ఒక్కరూ తీసుకోవాలనీ, గర్భిణీ బాలింతలకు, చంటి పిల్లలకు అంగన్వాడి కేంద్రం ద్వార అందే సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడి టీచర్ నాగరాణి, ఆశా వర్కర్లు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపుతప్పి చిట్యాల బ్రిడ్జిని ఢీ కొట్టిన లారీ

**నిర్మల్ జూలై 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని చిట్యాల గ్రామం వద్ద గల బ్రిడ్జి పైన సోమవారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. బైంసా నుంచి నిర్మల్ వెళుతున్న లారీ అదుపుతప్పి బ్రిడ్జి రక్షణ గోడలను ఢీ కొట్టింది. దీంతో వాహనం నిలిచిపోయింది. లేదంటే వాగులో పడి ప్రమాదం చోటు చేసుకునేదని డ్రైవర్ తెలిపాడు. కాగా ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.



### కేజీబీవీ పాఠశాలను

## ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో



**లోకేశ్వరం జూలై 16,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలను మంగళవారం నాడు లోకేశ్వరం మండల ఎంపీడీవో సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పర్యవేక్షించారు ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అదేవిదంగా వంటశాల,భోజన శాల, డైనింగ్ రూమ్ పర్యవేక్షించి విద్యార్థులకి ఎలాంటి లోటుపాటలు లేకుండా చూసుకోవాలని తగినసలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి అనసూయ,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలను అంగన్వాడీలో చేర్చాలి: సావిత్రి



**నిర్మల్ జూలై 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అంగన్వాడి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జ్యోతి, శైలజ,హేమలత, శ్యామల తదితరులున్నారు.

## జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి

**నిర్మల్ జూలై 16, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని క్రీడల శాఖ కార్యాలయంలో ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతోఘనంగా సన్మానించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, గణేశ్ తదితరులు ఉన్నారు.



## మొహర్రం సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి,జులై16,సూర్యమేజర్‌న్యూస్**



బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొహర్రం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు, మరియు కాడపాక మహేందర్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ పేషెంట్లకు రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, డయాలసిస్ పేషెంట్లు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### హసన్ హుస్సేన్ స్మరణలో.

హసన్ హుస్సేన్‌ల వీరోచిత ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ అన్నదానం చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

### అన్నదానం తో సంతృప్తి పరుద్దాం

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కే రాజేశ్వరి, సేవకులు ఇగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి ఎస్డి షాహిన్, ఆరుట్ల మౌనిక, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

### జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన

# జేఏసీ నాయకులు

### - బొగ్గు గనులను వేలంపాట రద్దు చేయాలని డిమాండ్ చేసిన టి మని రామ్ సింగ్

**బెల్లంపల్లి టౌన్, జూలై 16 సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిఎంకు వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు. కార్యక్రమంలో టి. మణి రామ్ సింగ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సింగరేణి బావులను మూసివేసే కుట్రలు జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజా కేంద్రంలో ప్రజలతో ఏకమై టిఎన్టియుసి అన్ని జేఏసీ పార్టీలను కలుపుకొని ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించింది.కార్మికులకు అన్యాయం జరుగుతుంటే చూసుకుంటూ కూర్చునే సమస్య లేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్, టి ఎన్ టి యు సి ఉద్యోగ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

